

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 31 మార్చి 2024



# సౌండ్ ఎక్కువ.. గాలి తక్కువ ఇచ్చే వైసీపీ ఫ్యాన్ ను పక్కన పడేద్దాం



* ప్రజాధనం దోచేసిన జగన్ పేదవాడు... సొంత డబ్బును పంచిన నేను పెత్తందారుడినా..?
* మద్య నిషేధం అని చెప్పి, కల్తీ మద్యం మరణాల్లో రాష్ట్రాన్ని ప్రథమం చేశారు
* మద్యం అమ్మకాల్లో డిజిటల్ కరెన్సీ తీసేసి రూ.20 వేల కోట్లు లూటీ
* వైసీపీ అవినీతిపై గత నాలుగేళ్లలో 8 లక్షలకు పైగా ప్రజా ఫిర్యాదులు
* మంత్రులు, వారి పేషీలపై 2 లక్షలకుపైగా ఫిర్యాదులు
* కాకినాడ పోర్టులో ఎన్నికల కోసం కంటైనర్లలో డబ్బులు దాచారనే ప్రచారం నడుస్తోంది
* దేవాలయాలపై దాడులు చేసిన వారిని ఎందుకు పట్టుకోలేదో ప్రజలు నిలదీయాలి
* ఉమ్మడి ప్రభుత్వంలో యువతను నైపుణ్య సారథులుగా తయారు చేస్తాం
* పిఠాపురాన్ని ఆధ్యాత్మిక సర్క్యూట్ గా తయారు చేస్తా
* పిఠాపురం రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటా
* పిఠాపురం నియోజకవర్గంలో ప్రతి మండలంలో మల్టీ స్పెషాలిటీ తరహా ఆస్పత్రి
* వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్ చేతిలో మోసపోవద్దు
* పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు గ్రామంలో వారాహి విజయభేరీ సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'సిద్ధం పేరిట కేవలం ప్రచార హోర్డింగులకే రూ.600 కోట్లు ప్రజాధనం లూటీ చేసిన జగన్ పేదవాడు... ఒక్క ఎమ్మెల్యే లేకుండానే ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకున్న నేను పెత్తందారుడినా..? మద్యం అమ్మకాల్లో డిజిటల్ కరెన్సీ లేకుండా చేసి రూ.20 వేల కోట్లు జేబులో వేసుకున్న వైసీపీ నాయకుడు పేదవాడు.. అయిదేళ్లు అధికారం లేకున్నా ప్రజల తరఫున పోరాడిన నేను పెత్తందారుడినా..? జేపీ వెంచర్స్ పేరుతో బినామీ కంపెనీకి ఇసుక కాంట్రాక్టు కట్టబెట్టి అడ్డగోలుగా దోచుకున్న ఈ ప్రభుత్వ పాలకుడు పేదవాడు... సొంత డబ్బును ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు పంచిన నేను పెత్తందారుడినా..? ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకుడిని కాలితో తన్ని, పరమపవిత్రంగా భావించే యజ్ఞోపవీతాన్ని మదమెక్కి తెంచేసిన వైసీపీ నాయకులు పేదవాళ్ళు... కష్టాల్లో ఉన్న ప్రజల వేదనను మనసుతో విన్న జనసేన పార్టీ పెత్తందారి పార్టీనా..? ఒక్కసారి ప్రజలంతా ఆలోచించాల'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కోరారు. సౌండ్ ఎక్కువ.. గాలి తక్కువ ఇచ్చే వైసీపీ ఫ్యానును పూర్తిగా పక్కన పడేయాల్సిన సమయం వచ్చిందని, వచ్చే ఎన్నికల్లో జగన్ ను నమ్మి మళ్లీ మోసపోవద్దని పిలుపునిచ్చారు. వారాహి విజయభేరి యాత్రలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలోని చేబ్రోలులో శనివారం రాత్రి జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "జగన్ పదేపదే ఈ ఎన్నికలు పేదవారికి, పెత్తందారులకు మధ్య యుద్ధం అని మాట్లాడుతున్నాడు. ఆయన పార్టీ తరఫున ఎన్నికల్లో దిగుతున్న అభ్యర్థులు ఒక్కొక్కరికి రూ.400, రూ.600 కోట్ల మేర ఆస్తులున్నాయి. జగన్ మాత్రం మా వారికి అంతంత మాత్రం ఆస్తి మాత్రమే ఉందని చెబుతాడు తప్ప.. ఎంత ఉందో పూర్తిగా చెప్పడు. జగన్ ఆధ్వర్యంలో నడిచే సాక్షి పేపరు కడుపేద... భారతీ సిమెంట్స్ పేద సిమెంటు కంపెనీ.. జగన్ బినామీ కంపెనీలన్నీ పేద కంపెనీలే. సజ్జల గారు బాగా నిరుపేద, పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి వంటి వారు పేదలే. కానీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ గాని లేని నేను మాత్రం జగన్ దృష్టిలో పెత్తందారుడిని. నన్ను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటూ, ఎక్కడికి వెళ్లినా నన్ను కుటుంబసభ్యుడిలా భావించే నా అభిమానులు, జనసైనికులు, వీర మహిళల ఉప్పొంగే ఉత్సాహం చూసి జగన్ నన్ను ధనవంతుడిని అనుకుంటున్నారేమో. జన బలమే ధనమైతే నా అంత ధనవంతుడు ఇంకెవరూ ఉండరు.

* జగన్ మద్యం తాగడం వల్ల రాష్ట్రంలో వేలాది మరణాలు

రాష్ట్రంలో దొరికే రకరకాల వింత మద్యం తాగి గత అయిదేళ్లలో భారీగా మరణాలు చోటు చేసుకున్నాయి. ఎందరో రకరకాల వ్యాధుల బారిన పడి జీవితాలను నాశనం చేసుకున్నారు. జాతీయ ఆరోగ్య సర్వే నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో గత అయిదేళ్లలో లివర్ సిరోసిస్, బాంక్రియాటిక్ సమస్యలు, పేగులు పాడవడం, ఇతర ఆరోగ్య సమస్యలు అధికమైనట్లు నివేదికలు వచ్చాయి. నాసిరకం మద్యం తాగడం వల్ల రకరకాల జబ్బుల బారిన పడి ఎందరో మృతి చెందారు. ఇంకెన్నో కుటుంబాలు వీధిన పడ్డాయి. 2 వేల లీటర్లు మద్యం తయారయ్యే ముడి సరకులతో, 6 వేల లీటర్ల మద్యం తయారు చేస్తున్నారు. కేవలం అల్కాహాల్, నిషేధిత రసాయనాలు వాడి విషపూరిత మద్యం తయారుచేసి జనం మీదకు వదులుతున్నారు. దీంతో మద్యం పూర్తి విషకారకంగా మారింది. ఇన్ని చావులకు కారణమైన జగన్ చెప్పే పెత్తందారీ సూత్రం ప్రకారం ఎవరు పేదల జీవితాలను ఛిద్రం చేస్తున్నారో, ఎవరు పెత్తాందారుడో తెలిసిపోతుంది. ఆంధ్రప్రదేశ్ లో మద్యం మరణాలకు కారణం జగన్. రాష్ట్రంలో దొరుకుతున్న మద్యం తాగి మతిస్థిమితం, చూపు కోల్పోయిన వారు, మూర్ఛ, లివర్ ఫెయిల్యూర్ అయిన వారు చాలా ఎక్కువ. ఆంధ్రప్రదేశ్ లో మద్య నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వ్యక్తి చేసిన విధ్వంసం ఇదీ. ఇలాంటి వ్యక్తి ఇప్పుడు ఎన్నికలు దగ్గరకు రావడంతో పేదలు, పెత్తందారులంటూ కథలు చెబుతున్నాడు.

* డిజిటల్ కరెన్సీ తీసేసి రూ.20 వేల కోట్లు జేబులో వేసుకున్న జగన్



కేంద్రం డిజిటల్ కరెన్సీని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుంటే జగన్ మాత్రం దీన్ని పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో మద్యం అమ్మకాల్లో డిజిటల్ కరెన్సీను తీసేశారు. రోజూ రూ.70 కోట్ల మేర ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మకాలు జరుగుతుంటే, కేవలం రూ.1.50 కోట్లు మాత్రమే డిజిటల్ కరెన్సీ ద్వారా లెక్కల్లోకి వస్తోంది. ప్రతి రూ.700 అమ్మకాల్లో కేవలం 0.07 శాతం మాత్రమే లెక్కల్లోకి వెళ్తోంది. 74 శాతం అమ్మకాలకు లెక్కల్లేవు. పూర్తిస్థాయిలో కరెన్సీ ఆధారంగా జరుగుతున్న లావాదేవీల్లో జగన్ రూ.40 వేల కోట్లు తన జేబులో వేసుకున్నాడు. మద్యం నిషేధం చేస్తానని చెప్పిన వ్యక్తి ఇంత భారీ మొత్తంలో ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేసి వెనకేసుకున్నాడు. ఇలాంటి వ్యక్తి ఇప్పుడు పేదల గురించి పెత్తందారుల గురించి నీతులు చెబుతున్నాడు. వైజాగ్ హోటల్ నుంచి బయటకు రానీయకుండా అడ్డుకున్న వ్యక్తి, తెలంగాణ సరిహద్దులో నా కార్యాలయానికి రాకుండా అడ్డుకున్న వ్యక్తి, మాస్కులు అడిగిన డాక్టర్ సుధాకర్ ను హింసించిన వ్యక్తి, దళితుడైన డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలవరీ చేసిన వారిని వెనక తిప్పుకునే వ్యక్తి పెత్తందారుడు అవుతాడు కానీ... దశాబ్దకాలంగా ఒంటరిగా ప్రజల కోసం పోరాడుతున్న నేను ఎలా పెత్తందారుడినో జగన్ చెప్పాలి. మనకు చట్టసభల్లో ఎమ్మెల్యే, ఎంపీ లేకపోయినా మనకు జగన్ ఎందుకు భయపడుతున్నాడో తెలుసా..? భవిష్యత్తు మనది. తప్పు జరిగితే ప్రశ్నించేది, పోరాడేది మనమే. ప్రజల కోసం నిలబడేది మనమే కాబట్టి జగన్ కు భయం.

* యువత దేహీ అనకుండా... పదిమందికి దారి చూపేలా తయారు చేస్తా

మనం ఎప్పుడూ చేయి చాచేలా ఉంచాలనేదే జగన్ ప్లాన్. యువత వృద్ధికి దారి చూపకుండా డబ్బులు వేశానని చెబుతాడు. నేను యువతకు పాతికేళ్ల భవిష్యత్తు ఇవ్వాలనే సంకల్పంతో రాజకీయాలు చేస్తాను. పిఠాపురం యువతకు 20 సెక్టార్లలో నైపుణ్యం సాధించేందుకు అవసరమయ్యే నైపుణ్య కేంద్రాన్ని తీసుకొస్తాను. రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ శ్రీ రఘురామరాజన్ మాటల ప్రకారం 2047 నాటికి బంగారు భారతం సాకారం కావాలంటే నైపుణ్యం గల యువత అవసరం. దాన్ని నేను బాధ్యతగా తీసుకొని పిఠాపురం యువతకు సరైన నైపుణ్యాన్ని అందించేలా, వారు భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకునేలా చూస్తాను. యువత చేతికి చేపలు తెచ్చి ఇవ్వడం కాదు.. వారు చేపలు పట్టేలా చూడటమే నా లక్ష్యం. యువత దేహీ అనే స్థాయి నుంచి పదిమందికి దారి చూపించే స్థాయికి తీసుకొస్తాను. యువత ఆలోచనలు నావి ఒక్కటే. నేనేమీ ముఖ్యమంత్రి కొడుకును కాదు. ఓ సగటు ఉద్యోగి కొడుకుని. నాకు సైతం నటనలో నైపుణ్యం సాధించేలా శ్రీ చిరంజీవి గారు నన్ను ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ లో చేర్పించారు. అలాగే యువతకు కూడా వారికి నచ్చిన సెక్టార్ లో నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దితే అద్భుతాలు సాధ్యం. అది పిఠాపురం నుంచి మొదలుపెడదాం.

* జగన్ పాలనపై లక్షలాది అవినీతి ఫిర్యాదులు

జగన్ చెబుతున్నట్లు తన పాలనలో అవినీతి లేదు అని చెప్పడం శుద్ధ అబద్ధం. ఏసీబీ నిర్వహించిన కాల్ సెంటర్ లో వైసీపీ పాలనలోని అవినీతిపై గత 4 ఏళ్లలో 8 లక్షలకు పైబడి ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. అన్ని రాజకీయపరమైన అవినీతికి సంబంధించినవే ఉన్నాయి. మంత్రులు, వీరి పరివారం తాలుకా అవినీతి మీద 2 లక్షల ఫిర్యాదులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అవినీతి మీద 4 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఈ వైసీపీ పాలనలో అన్ని రంగాల్లో, అన్ని శాఖల్లో అవినీతి కొండలా పేరుకుపోయింది. ప్రజల దగ్గర నుంచి వచ్చిన ఈ లక్షలాది ఫిర్యాదులే అందుకు నిదర్శనం. జగన్ పాలన బాగుంటే ఇన్ని ఫిర్యాదులు ఎందుకు వస్తాయి..? జగన్ పాలన చక్కగా ఉంటే ప్రజలెందుకు అతడ్ని ఇంటింకి పంపేయడానికి సిద్ధమై ఉన్నారు..? జగన్ సత్యపురుషుడు అయితే ఈ పీఠికాపురం నుంచే అడుగుతున్నా... జగన్ పాలనలో అవినీతి ఎంత పేరుకుపోయిందో గుండెలపై చేయి వేసుకొని చెప్పు.

కొనసాగింపు 2వ పేజీలో...

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 31 మార్చి 2024









*** 219 ఆలయాలు ధ్వంసం అయితే నిందితులెక్కడ..?**

వైసీపీ పాలనలో రాష్ట్రం మొత్తం మీద 219 ఆలయాలు విధ్వంసం, అపవిత్రం అయ్యాయి. మొట్టమొదట పిఠాపురం నుంచే విధ్వంసం మొదలైంది. మరీ రాష్ట్రంలో ఇంత అలజడి జరిగితే ఆలయాల మీద దాడులు చేసిన నిందుతులు ఎందుకు బయటకు రాలేదు. వారిని ఎందుకు పట్టుకోలేదు అనేది ఓటు అడగానికి వస్తున్న వైసీపీ నాయకుల్ని అడగండి. కాకినాడలో, భీమవరంలో అర్చకులను అవమానించిన వైసీపీ నాయకుల దుశ్చర్యలపై నిలదీయండి. మదం తలకెక్కి ప్రవర్తించిన వైసీపీ నాయకులను నిలదీయండి. ఇలాంటి వైసీపీ పాలనను ఇంటికి పంపడానికి సంకల్పం చేసుకోండి. ఓటు అడగానికి వచ్చిన వైసీపీ నాయకులను ప్రజలతా నిలదీయాల్సిన అవసరం ఉంది.

*** 54 గ్రామాల ప్రజలకు అండగా నిలుస్తాను**

ఇప్పటి వరకు నేను నా దేశం, నా రాష్ట్రం అని ఆలోచించాను. నాకు పూర్తిస్థాయి సొంత నియోజకవర్గం అనే దానిపై ఆలోచించలేదు. నేను పిఠాపురం నియోజకవర్గాన్ని నా సొంత నియోజకవర్గంగా చేసుకుంటాను. 54 గ్రామాల ప్రజలకు అందుబాటులో సొంత కార్యాలయం, ఇల్లు తీసుకుంటాను. జాషువా విశ్వనరుడి లాంటి వాడిని నన్ను అంతా గుండెల్లో పెట్టుకుంటారు. పిఠాపురం ఖ్యాతిని జాతీయస్థాయిలో తెలిసేలా ఓ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను. ఒక ఎన్నిక కోసం పిఠాపురం రాలేదు. ఈ నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టుకుంటాను. సర్వమతాలకు నిలయమైన పిఠాపురం నేలను సుందరంగా తీర్చిదిద్దుతాను.

*** కంటైనర్లలో డబ్బులు దాచారని జనం మాట్లాడుకుంటున్నారు**

కాకినాడ పోర్టును డీజిల్ మాఫియా, డ్రగ్స్ మాఫియా, అక్రమ బియ్యం ఎగుమతులకు హబ్ గా వైసీపీ నాయకులు మార్చేశారు. ఎన్నికల్లో అక్రమంగా గెలవడానికి పోర్టులో కొన్ని కంటైనర్లలో డబ్బులు దాచిపెట్టారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. వైసీపీ నాయకులు ఓట్లు అడగటానికి మీ ఇంటికి వస్తే... కంటైనర్లలో దాచిపెట్టిన డబ్బు ఇప్పించండి... ఆ డబ్బుతో వ్యాపారాలు, జెట్టీలు, కొత్తపల్లి ఎస్.ఈ.జెడ్.లో పరిశ్రమలు పెట్టుకుంటామని అడగండి. కాకినాడ పార్లమెంట్ పరిధిలో మాఫియా డాన్ అరాచకాలు పెరిగిపోతున్నాయి. అక్రమంగా మట్టి, ఇసుకను తరలించి కోట్లు గడిస్తున్నాడు. జల్లేరు, దుర్గాడ, చేబ్రోలు, తాటిపర్తి చెరువుల్లో మట్టి మొత్తం తవ్వేశారు. రాత్రి, పగలు తేడా లేకుండా లారీల్లో తరలిస్తున్నారు. ఒక లారీ లోడ్ రూ. 6వేలకు అమ్ముకుంటున్నాడు. అలాగే ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా తవ్వేస్తున్నారు. జేపీ వెంచర్స్ తో పాటు వైసీపీ నుంచి కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి కంపెనీ ఇష్టానుసారం దోచుకుంటున్నారు. రోజుకు 20 వేల క్యూబిక్ మీటర్లు చొప్పున ఇప్పటి వరకు 5 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వేశారు. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ఏర్పడిన గోతుల్లో చాలా మంది మత్యువాత పడుతున్నారు. నేను పిఠాపురంలో గెలిచాక ఈ మాఫియా డాన్ ఆటలు కట్టిస్తాను. ఆయన తాటాకుచప్పుళ్లకు బెదిరిపోయే వ్యక్తిని కాదు. మత్స్యకారులను నోటికొచ్చినట్లు తూలనాడిన డాన్ ని ఇంటికి పంపించే తీరుతాం.

*** దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం**

పిఠాపురం నియోజకవర్గం ఎన్నో వందల శతాబ్దాల చరిత్ర కలిగిన ప్రాంతం. దీనిని దక్షిణ కాశీ, పాదగయగా పిలుస్తారు. జైన, బౌద్ధ, శైవ, వైష్ణవ దివ్య క్షేత్రాల కూడలిగా ఈ ప్రాంతం ప్రసిద్ది పొందింది. అష్టాదశ శక్తి పీఠాల్లో 10వ శక్తి పీఠం పురుహూతిక దేవి నెలవైన ప్రాంతం. దత్తాత్రేయుడు శ్రీ పాద శ్రీ వల్లభుడిగా, పరమశివుడు కుక్కుటేశ్వరుడిగా ప్రజలకు దర్శినమిస్తున్న ప్రాంతం. ఇలాంటి ప్రాంతాన్ని ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధి చేస్తాం. నేషనల్ టూరిజం డెస్టినేషన్ గా మారుస్తాం. అయోధ్యకు మనమంతా ఎలా వెళ్తున్నామో... పిఠాపురానికి అలా తరలివచ్చేలా అభివృద్ధి చేస్తాం. పిఠాపురం నుంచి గొల్లప్రోలు వెళ్లే దారిలో పెద్దదూడ పశువుల సంత ఉంది. ఏళ్లుగా ట్యాక్సులు కట్టించుకుంటున్నారు కానీ కనీస వసతులు ఏర్పాటు చేయలేదు. అక్కడ షెడ్లు నిర్మించే బాధ్యత తీసుకుంటాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటాం. ఉప్పాడ కోతకు గురవ్వకుండా శాశ్వత చర్యలు చేపడతాం. మత్స్యకారులకు జెట్టీలు, కోల్డ్ స్టోరేజీలు నిర్మిస్తాం. ప్రతి మండలానికి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తాం. ఏలేరు, సుద్దగడ్డ రిజర్వాయర్లను ఆధునికీకరిస్తాం. కోటగుమ్మం సెంటర్ లో ఫ్లైఓవర్ నిర్మించి ట్రాఫిక్ సమస్యలు తీరుస్తాం. ఉప్పాడ బీచ్ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. పిఠాపురాన్ని సీడ్ హబ్ గా మార్చడంతో పాటు సెరీ, హార్టికల్చర్ రైతులను ఆదుకుంటాం. కొత్తపల్లి ఎస్.ఈ.జెడ్ లో కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా బాధ్యత తీసుకుంటాం. ఈ సారి రాష్ట్రానికి పీడగా మారిన వైసీపీని ఇంటికి పంపాలి. జగన్ మాటలను మరోసారి నమ్మి మోసపోవద్దు. రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చే జనసేన, బీజేపీ, తెలుగుదేశం పొత్తును గెలిపించాలి'' అని కోరారు.

*** 40 రోజులే సమయం ఉంది ఆలోచించి ఓటు వేయండి**

ఎన్నికలకు 40 రోజుల సమయం మాత్రమే ఉంది, మీ కోసం కాదు, మీ బిడ్డల భవిష్యత్తు కోసం, మన యువత భవిష్యత్తు కోసం వచ్చాను. అన్ని వర్గాల కష్టాలు తెలిసిన వాడిని, కౌలు రైతులకు కష్టం వస్తే సినిమా నుంచి వచ్చిన డబ్బులు ఇచ్చాను, అలోచించి ఓటు వేయండి. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇక్కడ ఇంటి స్థలం తీసుకుంటాను. మీ భావోద్వేగాలు గౌరవించే వ్యక్తిని. పిఠాపురం కేంద్రంగా రాష్ట్ర రాజకీయాలు చేస్తాను. కేంద్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక పథకం ఉంది, కానీ మన పిఠాపురం కోసం వైసీపీ ఆ పథకాన్ని ఉపయోగించలేదు, కేంద్ర పెద్దలతో ఉన్న సత్సంబంధాలను ఉపయోగించుకొని పిఠాపురంలో దేవాలయాల అభివృద్ధి కోసం రూ.70 నుండి రూ. 100 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాను, జాతీయ పర్యాటక ప్రాంతంగా చేస్తాను. తద్వారా వేలాది మంది యువతకు ఉపాధి కల్పించవచ్చు. సనాతన ధర్మానికి, సూఫీ విధానానికి వేదిక పిఠాపురం , నిజమైన భారతీయతకు చిహ్నం పిఠాపురం. పిఠాపురం జాతీయ రహదారి, పోర్ట్, రైలు మార్గం ఉన్న ప్రాంతం, సంపూర్ణ అభివృద్ధి చేసే భాధ్యత తీసుకుంటాను. జనసేనను గెలిపించండి. పొత్తులో ఉన్న ప్రతీ అభ్యర్థిని గెలిపించండి. ముగింపు వ్యాఖ్యాలుగా జనసేనకు జయం.. జయం. జనసేన – బీజేపి – టీడీపి కూటమికి జయం...జయం. ప్రజలందరికీ జయం జయం కలగాలని కోరుకుంటున్నాను'' అన్నారు.

## మచిలీపట్నం లోక్ సభ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి



శతఘ్ని న్యూస్: మచిలీపట్నం లోక్ సభ స్థానం నుంచి జనసేన పార్టీ తరపున శ్రీ వల్లభనేని బాలశౌరిని అభ్యర్థిగా ఖరారు చేస్తూ పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయం తీసుకున్నారు. తెలుగుదేశం, బీజేపీలతో పొత్తులో భాగంగా జనసేన పార్టీ 21 శాసన సభ స్థానాలు, 2 లోక్ సభ స్థానాలకు పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. అవనిగడ్డ, పాలకొండ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. అవనిగడ్డ నుంచి పోటీకి ఆశావహులు ఎక్కువ మంది ఉన్న నేపథ్యంలో అక్కడ సర్వే జరుగుతోంది. ఇందుకు సంబంధించి సంతృప్తికర ఫలితాలు వచ్చిన అనంతరం అభ్యర్థిని ప్రకటిస్తారు.

## జనసేనలో చేరిన శ్రీ తుమ్మలపల్లి రమేష్




శతఘ్ని న్యూస్: జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు శ్రీ తుమ్మలపల్లి రమేష్ ఈ రోజు జనసేనలో చేరారు. పిఠాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు వైసీపీ నుంచి పలువురు నాయకులు జనసేనలో చేరారు.

## పిఠాపురం నియోజకవర్గంలో శ్రీ పవన్ కళ్యాణ్ కి సాదర స్వాగతం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గానికి శనివారం మధ్యాహ్నం చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో గొల్లప్రోలు దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో దిగారు. హెలిప్యాడ్ వద్ద జనసేన, టిడిపి పార్టీల నాయకులు, కార్యకర్తలు శ్రీ పవన్ కళ్యాణ్ రికి సాదర స్వాగతం పలికారు. శ్రీపాద గయ శ్రీపాద వల్లభ ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి సకల విజయం సిద్దిరస్తు అంటూ వేద ఆశీర్వచనాలు అందించారు. అక్కడి నుంచి దొంతమూరులోని టీడీపీ పిఠాపురం ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే శ్రీ వర్మ గారి నివాసానికి బయలుదేరారు. హెలిప్యాడ్ వద్ద శ్రీ పవన్ కళ్యాణ్ గారికి స్వాగతం పలికినవారిలో జనసేన పార్టీ పి.ఎ.సి. సభ్యులు, కాకినాడ రూరల్ అభ్యర్థి శ్రీ పంతం నానాజీ, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పార్టీ నేతలు శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు, శ్రీ తోట సుధీర్, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీ తుమ్మల రామస్వామి, శ్రీ దాసరి కిరణ్, టీడీపీ నేతలు శ్రీ గిరీష్ వర్మ, శ్రీ నగేష్ తదితరులు ఉన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 31 మార్చి 2024







## పిఠాపురంలో జనసేనాని ప్రభంజనం

* ప్రతి అడుగులో జనహారతులు
* గ్రామ గ్రామాన ఆత్మీయ స్వాగతం పలికిన ప్రజలు
* గొల్లప్రోలు – దొంతమూరు మధ్య గ్రామాల్లో అశేష జనాదరణ
* అడుగడుగునా పూల వర్షం, హారతులు
* ఆత్మీయంగా కరచాలనం చేస్తూ.. అప్యాయంగా పలుకరిస్తూ సాగిన శ్రీ పవన్ కళ్యాణ్
* జనసేన శ్రేణులతో కలసి పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చిన టీడీపీ శ్రేణులు
* టీడీపీ ఇంఛార్జ్ శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మతో మర్యాదపూర్వక భేటీ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గానికి జన ప్రభంజనం మధ్య శనివారం అడుగుపెట్టారు. నియోజకవర్గ ప్రజల ఘన స్వాగతం నడుమ మూడు గంటల పాటు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. జనహారతులు, పూల వర్షంలో తడిసి మద్దవుతూ ఈ పర్యటన సాగింది. వారాహి విజయ భేరీ యాత్ర నిమిత్తం శనివారం మధ్యాహ్నం పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలు వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ కు ప్రత్యేక హెలీకాప్టర్ లో చేరుకున్నారు. అక్కడి నుంచి మాజీ శాసనసభ్యులు, టీడీపీ ఇంఛార్జ్ శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ గారి నివాసానికి వెళ్లారు. మార్గమధ్యంలో గ్రామ గ్రామాన పిఠాపురం నియోజకవర్గ ప్రజలు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అక్కున చేర్చుకున్నారు. ఆత్మీయ స్వాగతం పలికారు. గొల్లప్రోలు నుంచి బి.ప్రత్తిపాడు, భోగాపురం, రాపర్తి, పి.రామవరం, వెల్దుర్తి గ్రామాల మీదుగా శ్రీ వర్మ గారి స్వగ్రామం పి.దొంతమూరుకు వెళ్లారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తొలిసారి నియోజకవర్గంలో పర్యటిస్తున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ప్రతి గ్రామంలో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామ గ్రామాన మహిళలు, వృద్ధులు, యువత రహదారికి ఇరువైపులా నిలబడి జయజయ ధ్వానాలు చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద పూల వర్షం కురిపించారు. అడుగడుగునా హారతులు పడుతూ, ఆడపడుచులు విజయోస్తు అంటూ ఆశీర్వచనాలు అందించారు. భారీ మెజారిటీతో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అసెంబ్లీకి పంపుతామంటూ నినదించారు. మేమంతా మీతోనే ఉన్నామని తెలియచేస్తూ రహదారికి ఇరువైపులా ఉన్న ప్రతి ఇంటి మీద, ప్రహరీ గోడల మీద ప్రజలు జనసేన జెండాలు కట్టి తమ ఉద్దేశాన్ని చాటిచెప్పారు. రోడ్లకు ఇరువైపులా నిలబడి స్వాగతం పలికిన ఆడపడుచులకు, అన్నదమ్ములకు అభివాదం చేస్తూ, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరితో కరచాలనం చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు కదిలారు. ప్రతి గ్రామంలో జనసేనతో పాటు టీడీపీ, బీజేపీ శ్రేణులు సైతం శ్రీ పవన్ కళ్యాణ్ గారిని నియోజకవర్గానికి ఆహ్వానిస్తూ బారులు తీరారు. కొన్ని గ్రామాల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారి రాక సందర్భంగా బాణ సంచా పేల్చి ప్రజలు సంబరాలు చేసుకున్నారు. టీడీపీ ఇంఛార్జ్ శ్రీ వర్మ గారి స్వగ్రామంలో టీడీపీ శ్రేణులు డప్పుల చప్పుళ్లు, చిందులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆహ్వానించారు.

* పొత్తుదే పీఠం.. ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాం: శ్రీ పవన్ కళ్యాణ్

వారాహి విజయ భేరీ యాత్ర నిమిత్తం శనివారం పిఠాపురం నియోజకవర్గానికి వచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు, మధ్యాహ్నం మాజీ శాసన సభ్యులు, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ గారి నివాసానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాష్ట్రంలో అధికార పీఠం పొత్తుదే. జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని స్థాపించబోతోంది. దానికి సంకేతమే పిఠాపురం నియోజకవర్గం ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నాము. రాష్ట్రం మొత్తం జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తెలుగుదేశం పార్టీ అభ్యర్దుల విజయం కోసం కృషి చేస్తుంటే పిఠాపురంలో టీడీపీ శ్రేణులు జనసేన విజయం కోసం పని చేస్తున్నార"న్నారు. తన విజయం కోసం నేనున్నానంటూ నిలబడిన శ్రీ వర్మ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. తన కోసం త్యాగం చేసిన శ్రీ వర్మ గారిని భవిష్యత్తులో బలమైన స్థానంలో నిలపుతామన్నారు.

* శ్రీ పవన్ కళ్యాణ్ కి భారీ మెజారిటీ రావాలి: శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ

శ్రీ వర్మ గారు మాట్లాడుతూ.. "పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం కుటుంబం తరపున శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఘనస్వాగతం పలుకుతున్నాము. నా కంటే పది రెట్ల మెజారిటో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని గెలిపిద్దాం. పిఠాపురంలో జనసేన, టీడీపీ జెండా ఎగరాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, టిడిపి నేత శ్రీ సుజయ్ కృష్ణ రంగారావు, జనసేన నేతలు శ్రీ బి. మహేందర్ రెడ్డి, శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు, శ్రీ తుమ్మల రామస్వామి, శ్రీ వరుపుల తమ్మయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

## అయితాబత్తులకు మద్దతు తెలిపిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం నియోజకవరం కూటమి జనసేన, టిడిపి, బీజేపీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావుకు నియోజకవర్గంలో జనసేన పార్టీ నుండి గెలుపొందిన పంచాయతీ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు పంచాయతీ వార్డు మెంబర్లు, అమలాపురం పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మద్దతు తెలియజేశారు. కూటమి అభ్యర్థి ఆనందరావు మాట్లాడుతూ అమలాపురంలో జనసేన ఎమ్మెల్యే గెలిస్తే జనసేన కార్యకర్తలకు ఎంత న్యాయం జరుగుతుందో ఆనందరావు గారు గెలిచినా జనసేన కార్యకర్తలకు కూడా అంతకుమించి న్యాయం జరుగుతుంది అని ఆయన అన్నారు. తాను గెలిచిన తరువాత తెలుగుదేశం కార్యకర్తలతో పాటు జనసేన కార్యకర్తలు కూడా సమాన అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ పార్లమెంటు గౌరవ అధ్యక్షులు నల్లా శ్రీధర్, లింగోలు పండు, ఆకుల బుజ్జి, అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ సతీష్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, గండి స్వామి, చిక్కం భీముడు, పిండి రాజా ఇసుక పట్ల రఘుబాబు, అయితబత్తుల ఉమామహేశ్వర రావు, పార్టీ నాయకులు, జనసైనికులు వీరమహిళలు భారీఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి గంటి, అసెంబ్లీ అభ్యర్థి దేవ



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం : తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి హరీష్ మాధుర్ అంతర్వేదిలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని, స్వామి వారి అశీస్సుల అనంతరం ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు.. రాజోలు నియోజకవర్గంలో సఖినేటిపల్లి మండలం, అంతర్వేది నుండి ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో హరీష్ బాలయోగితో పాటు, జనసేన పార్టీ రాజోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరకీ సంక్షేమం అందేలా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తెలుగుదేశం–జనసేన–బీజేపీ కూటమి తోనే సాధ్యమన్నారు. రాజోలు నియోజకవర్గ పరిధి సఖినేటిపల్లి లో ప్రతిఇంటికి వెళ్లి, 6 గ్యారంటీల మేనిఫెస్టోను అందజేసి, వాటి గురించి వివరించారు. ప్రజల వెంటే ఉంటూ, ప్రజా సమస్యల పై పోరాడుతున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వరప్రసాద్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. తండ్రి జీఎంసి బాలయోగి ఆశయాలను నెరువేరుస్తానని మాటిచ్చారు. ఇంకొన్ని రోజుల్లో అరాచక పాలన పోయి ప్రజాపాలన వస్తుందని ధీమా వ్యక్తం చేసారు హరీష్ బాలయోగి.

## బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో జనసేన-టిడిపి ఉమ్మడి భారీ బహిరంగ సభ



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం: బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం జనసేన–టిడిపి ఉమ్మడి భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు జనసేన+టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మరియు జనసేన పార్టీ తరపున ఇంచార్జ్ బాల్యం రాజేష్, జిల్లా కార్యదర్శులు లక్ష్మీనరసయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా బ్రహ్మసముద్రం మండలం జనసేన పార్టీ తరపున మండల అధ్యక్షులు అంజినేయులు గారితో పాటు నియోజకవర్గ జనసేన వీరమహిళలు ఇంచార్జులు షేక్ తార, మమత, కల్పన, 5 మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, నియోజకవర్గ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.


## బీజేపీనేత యాళ్లను అయితా బత్తుల



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం అసెంబ్లీ తెలుగుదేశం – జనసేన – బీజేపీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు యళ్ళ దొరబాబును శనివారం బెండమూర్లంకలో ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. అమలాపురం నియోజకవర్గంలో బిజెపి –టిడిపి –జనసేన కూటమిలో భాగంగా ఆనందరావు కు తమ పూర్తి మద్దతు ఉంటుందని దొరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, అల్లవరం మండల బిజెపి అధ్యక్షులు సుంకర సాయి, దేగల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 31 మార్చి 2024




## అబద్ధాల జగనన్నను సాగనంపుదాం

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: వైసీపీ ప్రభుత్వం చేయాల్సిన అవినీతి అక్రమాలు హత్యలు చేసేసి వాటిని వేరే వారి ఖాతాలోకి నెట్టేసిన అబద్ధాల జగనన్నను సాగనంపుదామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడులో శుక్రవారం నిర్వహించిన జనసేన పల్లెపోరు కూటమి నాయకులందరూ కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద ప్రజలు ఘన స్వాగతం పలికారు. పల్లెపోరు కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ నియోజవర్గంలో ఒక అవినీతి తిమింగలం నాపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, నేను మున్సిపల్ చైర్మన్ గా చేసినప్పుడు ఏదైనా అవినీతి చేసినట్టు నిరూపిస్తే బహిరంగంగా ఉరి వేసుకునేందుకు సిద్ధమని అన్నారు. దీనిపై చర్చించే దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. పెంటపాడు పల్లెపోరులో ప్రజల నుంచి ఎక్కువ విన్నపాలు వస్తున్నాయి పెంటపాడు లో పేదలకు ఇళ్ల స్థలాలు పెంటపాడులో ఇవ్వాలి కానీ జగన్నాధపురంలో ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే పెంటపాడు లో డ్రైనేజీ వ్యవస్థని మారుస్తాననీ మంచినీటి కొరత లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద అనకొండ జగన్ అయితే తాడేపల్లిగూడెంలో ఒక తిమింగలం ఉందనీ ఏ పని చేసిన రాష్ట్రాన్ని దోచేస్తున్న వీళ్లు ఓటు అడిగే హక్కు లేదనీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి ప్రజల్లోకి ఓటు అడగడానికి ఎలా వెళ్తారు అని ప్రశ్నించారు. అటు జగన్ని ఇటు కొట్టు సత్యనారాయణ సాగనంపాలని జనసేన పార్టీ తెలుగుదేశం బిజెపి కలయక ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తుందని రాబోయే ఎన్నికల్లో ఓటమి విజయం తధ్యమని ఈ దోపిడీ దొంగల్ని ఇంటికి పంపించే టైం ప్రజలు నిర్ణయించుకున్నారనీ నా స్నేహితుడైన బొలిశెట్టి శ్రీనివాస్ నీ ఈ జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, జనసేన, టిడిపి, బిజెపి కార్యకర్తలు నాయకులు భారీగా హాజరయ్యారు.

## పెంటపాడు గ్రామంలో జనసేన పల్లెపోరు 2వ రోజు



శతఘ్నిన్యూస్:తాడేపల్లిగూడెం నియోజకవర్గం: పెంటపాడు మండలం, పెంటపాడు గ్రామంలో రెండవ రోజు పల్లెపోరులో పాల్గొన్న జనసేన – తెలుగుదేశం – భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం ఇంచార్జ్ వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మరియు నియోజకవర్గ జనసేన మరియు తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో జనసేన, టిడిపి ఇంటింటా ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం: జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ చౌదరి జనసేన, టిడిపి ఉమ్మడిగా ఇంటింటా ప్రచారం కళ్యాణదుర్గం పట్టణ మున్సిపాలిటీలోని మారంపల్లి కాలనీలో జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ సూచనలతో కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు లక్ష్మి నరసయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరపున కళ్యాణదుర్గం నియోజకవర్గ వీరమహిళల ఇంచార్జ్ షేక్ తార, కళ్యాణదుర్గం మండల వీరమహిళల ఇంచార్జ్ మమత, కళ్యాణదుర్గం పట్టణ వీరమహిళల ఇంచార్జ్ కల్పన, పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణ, ముఖ్య నాయకులు రాజు, చిత్తప్ప, సుధాకర్, మహేష్, దేవా, రుహుల్ల, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు వేడుకల్లో పాల్గొన్న బొర్రా

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం: రాజుపాలెం మండలం, రెడ్డిగూడెం ఇఫ్తార్ విందు వేడుకల్లో ముఖ్యఅతిథిగా బొర్రా వెంకట అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ దేశంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ వేడుకల్లో భాగమైన ఇఫ్తార్ విందులో పాల్గొనడం తనకు ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని సత్తెనపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు బొర్రావెంకట అప్పారావు అన్నారు. ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ మాసం సందర్భంగా రెడ్డిగూడెం మసీద్ నందు అత్యంత అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ముస్లింల నమాజ్ తో పాటుగా ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో బొర్రా వెంకటప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దల ఆశీర్వచనాలు అందుకున్న బొర్రా. కార్యక్రమంలో బొర్రా వెంట జనసేన పార్టీ నాయకులు, మండలాధ్యక్షులు, కౌన్సిలర్, మండల కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సంపత్ వ్యాఖ్యలను ఖండించిన జనసేన పార్టీ దళిత నాయకులు




శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: కేటాక్స్ రూపంలో దోచుకున్న వాళ్ళని దాచుకున్న వాళ్ళని మీ పక్కన పెట్టుకుని నిప్పులాంటిమనిషి నికాసైన మనిషి ప్రజల మనిషి సాయం చేయడంలో వెనుకాడనీ మంచి మనిషి బొలిశెట్టి శ్రీనివాసును అవినీతిపరుడుగా మాట్లాడడాన్ని దళిత నాయకులు తీవ్రంగా ఖండించారు ఈ జగన్ పాలనలో ఎంతోమంది దళితులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు కోవిడ్ సమయంలో మాస్కులు గురించి నిలదీసిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను మతిస్థిమితం కోల్పోయినట్టుగా చిత్రీకరించి చివరకు ఆయన ప్రాణాలు పోవడానికి కారణమయ్యారన్నారు గూడెం నియోజకవర్గంలో ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని గడిచిన ఐదు సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎక్కడ సరైన అభివృద్ధి జరగలేదన్నారు మా నాయకుడును అవినీతిపరుడని విమర్శించే సంపత్ నీవు నీ గ్రామంలో సిమెంట్ రోడ్లకు ఇరువైపులా వేసే మట్టిని చెరువులో నుండి తవ్వించి 23 లక్షలు బిల్లు చేశావు అన్న విషయం మరిచిపోయావా? ఇది అవినీతి కాదా? బంగారు గూడెం లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాల కొరకు 6 నుంచి 8 లక్షల రూపాయలు తీసుకున్నావని అయితే వారికి ఉద్యోగాలు ఇప్పించలేదని బంగారు గూడెంలో కొట్టు సమక్షంలోని వారు గొడవ చేసిన విషయం వాస్తవం కాదా? అని అన్నారు ఇలా దోచుకోవడం దాచుకోవడం మీ పార్టీకి మీ నాయకులకు మీకు చెల్లుబాటు అయినంతగా ఎవరికి అవదు అన్నారు గతంలో శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ చేస్తున్న సమయంలో గూడెం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు నియోజకవర్గంలో ప్రజల మనసుల్లో ఉన్న మనిషి బొలిశెట్టి అని అన్నారు. 2024 ఈ సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో బొలిశెట్టి శ్రీనివాస్ గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన దళిత నాయకులు పాల్గొన్నారు.

## రాజంపేట ఎంపీ అభ్యర్థికి ఘన స్వాగతం పలికిన జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: మదనపల్లె : రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. శనివారం ఉదయం ఆంధ్ర కర్ణాటక సరిహద్దు దగ్గర మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ జనసేన, తెలుగుదేశం పార్టీల రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి దుశ్యాలువతో సన్మానించి, పుష్పగుచ్చం అందచేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చీకలబయలు నుండి కలికిరి వరకు ర్యాలీగా జనసేన నాయకులు కార్యకర్తలు వీరమహిళలు గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, తాళ్ల గిరి, సురేష్, ప్రతాప్, హేమంత్, రూరల్ ఉపాధ్యక్షులు కుమార్, చంద్రశేఖర, వీర మహిళలు రూరల్ ప్రధాన కార్యదర్శి రెడ్డెమ్మ, టౌన్ సెక్రటరీ పద్మావతి, సెక్రటరీ నాగవేణి, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, ఐటీ విభాగ నాయకులు కల్లూరు లక్ష్మినారాయణ, రాజారెడ్డి, జయ, పట్టణ సెక్రటరీ జనార్దన్, లవన్న, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 31 మార్చి 2024


## వేళంగి గ్రామంలో జనసేన-టీడీపీ, బీజేపీ పార్టీల ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: కరప మండలం, వేళంగి గ్రామం, ధళమ్మ చెరువు గట్టు, చిరంజీవి కోలని, గున్నం దిబ్బ ప్రాంతాలలో స్థానిక జనసేన, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో జనసేన-టీడీపీ, బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి యేసు దాసు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ పవిత్ర మైన ఓటు ముద్రను గాజు గ్లాసు గుర్తుపై వేసి అఖండ మెజారిటి తో గెలిపించాలని కోరుతూ.. అదేవిధంగా గ్రామంలోని ప్రజాసమస్యలు తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ రాబోయే ఎన్.డి.ఏ ప్రభుత్వం హయాంలో మౌలిక వసతులు కల్పిస్తామని, మా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి కూడా చేసి చూపిస్తుంది అని, స్థానికులకు ఎమ్మెల్యే ఎవరో కూడా తెలియని పరిస్థితి, ఎన్నికైన తరువాత ఈ ప్రాంతానికి ఏనాడూ రాలేదని, స్థానికంగా నేరెళ్లమ్మ గుడి నిర్మాణం, బీసీ కల్యాణ మండపం నిర్మిస్తానని హామీ ఇచ్చి ప్రజలని మోసం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం, నాయకులు బీజేపీ, జనసేన రాష్ట్ర, మండల, గ్రామ స్థాయి నాయకులు, స్థానిక జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఎప్పుడు జర్నలిస్టులకు అండగా ఉంటుంది



శతఘ్ని న్యూస్: నంద్యాల పట్టణంలోని "నేటి రాయలసీమ జర్నలిస్టు ఎలిజబెత్ రాణికి గత రెండు రోజుల క్రితం యాక్సిడెంట్ కావడం జరిగింది..ఈ విషయాన్ని సాటి జర్నలిస్టుల ద్వారా తెలుసుకున్న నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్, గురు లు "దేవనగర్ లోని జర్నలిస్ట్ రాణి" గృహానికి వెళ్లి ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకొని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. మా వంతుగా నంద్యాల జనసేన నాయకులు 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

## పుట్టూరు గ్రామంలో బోనెల విజయ్ చంద్ర ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: పార్వతీపురం మండలం, పుట్టూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే పార్వతీపురం నియోజకవర్గం జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన బోనెల విజయ చంద్ర రాకతో సందడి వాతావరణం నెలకొంది. పుట్టూరు భారీగా చేరుకున్న జనసేన-టిడిపి- బిజెపి కార్యకర్తలు నాయకులు, ఇంటింటికీ వస్తున్న విజయ్ చంద్ర గారికి నినాదాలతో మహిళలు ప్రజానీకం పూల మాలలు వేసి విజయ తిలకం దిద్ది మంగళ హారతులు పడుతున్న పుట్టూరు గ్రామం ప్రజానీకం, చంద్రబాబు సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో అంశాలను ప్రజానీకానికి వివరిస్తూ ముందుకు నడిచిన విజయ చంద్ర ఈ కార్యక్రమంలో జనసేన, మండల అధ్యక్షురాలు ఆగూరు మని, అన్న బత్తుల దుర్గాప్రసాద్, రాకేష్, మౌలేశ్వరరావు, రామకృష్ణ, సంతు, గుంట్రెడ్డి గౌరీ శంకర్, చిట్లు గణేశ్వరరావు, విశ్వేశ్వరరావు, కనకరాజు, భాస్కర, జనసేన కార్యకర్తలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుద్దటి వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి నివాళులులు అర్పించిన దేవ వరప్రసాద్



శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం: తాటిపాక టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గుద్దటి వెంకటేశ్వరరావు (చిట్టబ్బాయి) గుండె పోటుతో అకాల మరణం చెందడంతో వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులులు అర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజోలు నియోజకవర్గ జనసేన టీడిపి బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వరప్రసాద్, సమన్వయ కర్త గుండుబోగుల పెద్దకాపు, జోనల్ కో కన్వీనర్ పినిశెట్టి బుజ్జి, జోనల్ డాక్టర్ సేల్ రాపాక రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి గుండా బత్తుల తాతాజీ సఖినేటిపల్లి మండల అద్యక్షులు గుబ్బల ఫణి కుమార్ ఉండపల్లి అంజి, గంటా నాయుడు, సర్పంచ్ రత్నమాల, వైస్ సర్పంచ్ కటికిరెడ్డి బుజ్జి, మండల ఉపాధ్యక్షులు ఉల్లంపర్తి దర్శనం, కుసుమ నాని, రాపాక మహేష్, బొక్కా పృధ్వీ , అనూసూరి పురుషోత్తం, బోనం నాగేశ్వరావు, నాగార్జున, చంటి, సురేష్, జనసేన, టీడీపి నాయకులు తదితరులు.

## శ్రీరామ్ నగర్ లో ప్రజా సంకల్ప యాత్ర నిర్వహించిన బడేటి చంటి




శతఘ్ని న్యూస్: వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రజలంతా తీవ్ర అవస్థలు పడుతున్నారని బడేటి చంటి విమర్శించారు. శనివారం శ్రీరామ్ నగర్ లో ప్రజా సంకల్ప యాత్రలో ఉమ్మడి కూటమి అభ్యర్థి బడేటి చంటి పాల్గొని ప్రతి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్లో చైతన్యం రావాలని ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందన్నారు.. రానున్న రోజుల్లో ఏలూరులో ఎన్డీయే కూటమి గెలవడం ఖాయమని తెలియజేశారు.. రాష్ట్ర సహకారం కోసం బిజెపితో పొత్తు పెట్టుకున్నామన్నామని, తప్పనిసరిగా కూటమిని గెలిపించి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు.. మా అన్నయ్య స్వర్గీయ బడేటి బుజ్జి గారి హయాంలో కూడా వారు శనివారపు పేటను పలు విధాలుగా అభివృద్ధి చేశారన్నారు.. రానున్న రోజుల్లో నేను కూడా ఇదేవిధంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.. ఇదే ఏరియాలో స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ కూడా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని బడేటి చంటి మండిపడ్డారు.. రానున్న రోజుల్లో శనివారపు పేటను మరింత సుందరంగా తీర్చిదిద్దే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసం చంద్రబాబు నాయుడుతో చెయ్యి కలిపి సమాజ స్థాపన కోసం యువత భవిష్యత్తు కోసం ఈ కూటమిని గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ఎన్డీయే ప్రభుత్వాన్ని గెలిపించే బాధ్యతను భుజాన ఎత్తుకోవాలని పిలుపునిచ్చారు.. రేపు రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతామని అన్నారు.. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని కొనియాడారు..ఈ సంకల్ప యాత్రలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీల నాయకులతోపాటు ఏలూరు జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ, నాయకులు ఎట్రించి ధర్మేంద్ర, సరిది రాజేష్, బొత్స మధు, అల్లు సాయి చరణ్, జనసేన రవి, రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయుడు, ఎమ్.డి.ప్రసాద్, నూకల సాయి,కూనిశెట్టి మురళి, మేకా సాయి, అరవింద్, శ్రీరామ్, సోంబాబు, వాసు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పులికొండ గ్రామంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలి



శతఘ్ని న్యూస్: కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం: జనసేన పార్టీ నాయకుడు చిప్పగిరి రాజశేఖర్ సొంత గ్రామమైన పులికొండలో తల్లిదండ్రులు చిప్పగిరి వెంకటేశ్వర్లు, వెంకటరమణములు, పులికొండ గ్రామంలో నివాసం ఉంటూ సచివాలయం సమీపాన కిరాణా షాపు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే శనివారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కిరాణా షాప్ కి నిప్పంటించారు. దీంతో కిరాణా షాప్ లో ఉన్న సుమారు 23,200తో పాటు, కిరాణా వస్తువులు ఖాళీ బూడిద అయ్యాయి. అందువలన దాదాపు లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది, అయితే గ్రామంలో కొందరు రాజకీయ కక్షతో చేశారా లేక వ్యక్తిగతంగా ఇలాంటి చర్యలకు పాల్పడ్డారా అన్నది అనుమానంగా ఉంది. ప్రశాంతంగా ఉన్న పులికొండ గ్రామంలో ఇలాంటి సంఘటనలతో గొడవలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటివి సంఘటనలు మరోసారి ఇలాంటి పునరుద్ధరణ కాకుండా గ్రామాలలో పోలీసు నిగా పెట్టి మరొకరికి ఇలాంటి అన్యాయం సంఘటనలు జరగకుండా చూడాలని రాజశేఖర్ కోరారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 31 మార్చి 2024






# పేరుపాలెం సౌత్ గ్రామంలో మన కోసం- మన నాయకర్ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: పేరుపాలెం సౌత్ గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపీకృష్ణ, వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, వాతాడి కనకరాజు, బొడ్డు త్రిమూర్తులు, ఉప్పులూరి రాంబాబు, వనమాలి శ్రీను, తోట వెంకటేష్, అంద్రాజు రామన్న, అందే దొరబాబు, గాది వాసు, పోలిశెట్టి నళిని, ఇంటి మురళి, అందే జగదీష్, గుండుబోగుల ఠాగూర్, చింతా శ్రీను, కొల్లు ముత్యాలు, మోకా ఏడుకొండలు, గజ్జరపు మురళి, దాసరి కృష్ణాజి, లక్కు బాబీ, ఒడుగు ఏసుబాబు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# మన ప్రాంతం, జనసేన పార్టీ మరియు కూటమి ప్రయోజనాలే మాకు ప్రాధాన్యం

శతఘ్ని న్యూస్:బొబ్బిలి, పార్వతీపురం, కురుపాం, సాలూరు నియోజకవర్గాలలో మా జనసేన పార్టీ ప్రయాణాన్ని, మా జనసైనికుల పనితీరుని శంకిస్తూ ఎవరో కొంతమంది రాజకీయ బ్రోకర్లు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ శనివారం బొబ్బిలి జనసైనికుల నిలయం వద్ద జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, బొబ్బిలి నియోజకవర్గం మండల అధ్యక్షులు మరియు నాయకత్వం అంతా కలసి మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ తరపున మా ఇన్నేళ్ల కష్టాన్ని ఎవరో స్వార్థపరులు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం జనసేన పార్టీ మరియు కూటమి మనుగడకు దెబ్బ వాటిల్లేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని, గుండెల నిండా జనసేన జెండాని నింపుకుని ఎగసిపడే కెరటాలలా పని చేస్తూ, ఓవైపు సేవా కార్యక్రమాలు మరోవైపు ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న మా జనసేన నాయకులు, జనసైనికులు వీరమహిళల చిత్తశుద్ధిని శంఖిస్తే మా జనసేన మరియు కూటమి నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఉంటుందని హెచ్చరించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కుయ్యుక్తులు పన్నినా మా జనసేన పార్టీని బొబ్బిలి మరియు మా ఈ ప్రాంతంలో ఉన్న నియోజకవర్గాలలో జనసేన పార్టీని చాలా బలంగా నిర్మాణం చేస్తూనే మా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను నెరవేరుస్తామని తెలియజేసారు. మా జనసేన పార్టీ అధిష్టానంకి ఇక్కడి రాజకీయ పరిణామాలన్నిటినీ ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని, పార్టీ నుంచి రాబోయే సూచనలు మేరకు మళ్లీ మీడియా ముఖంగా మరింత స్పష్టంగా కూటమి ఆశయాలకు దెబ్బ వాటిల్లేలా జరుగుతున్న ఇక్కడి రాజకీయ కుట్రలు గురుంచి తెలియజేస్తామని అన్నారు.



# పోణంగి వైఎస్సార్ కాలనీలో ప్రజా సంకల్ప యాత్ర

శతఘ్ని న్యూస్: ఏలూరు: విధ్వంసకారులను ఎన్నుకుంటే రాష్ట్రం ప్రశాంతంగా ఉండదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఏర్పడిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్ధి బడేటి చంటి పేర్కొన్నారు.. ఏలూరులో ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి నిర్వహిస్తోన్న ప్రజా సంకల్ప యాత్రకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది.. ఇప్పటికే రెండుసార్లు ప్రజలను కలుసుకున్న బడేటి చంటి మూడవసారి వారి వద్దకు వెళ్ళి టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి డివిజన్ ప్రజలకు వివరిస్తున్నారు.. అంతేకాకుండా రానున్న రోజుల్లో ఆంధ్ర రాష్ట్రానికి భివృద్ధి జరగాలన్నా, పిల్లల భవిష్యత్ బావుండాలన్నా కూటమికి ఓటు వేయాలని కోరుతున్నారు. ఏలూరు 13వ డివిజన్ వైఎస్సార్ కాలనీలో శుక్ర వారం సాయంత్రం నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు.. ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజలను కలుసుకున్నారు.. కూటమికి అండగా నిలవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకిపండు, బోండా రాము నాయుడు, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, రాజు నాయుడు, పైడి లక్ష్మణరావు, జనసేన రవి, నూకల సాయిప్రసాద్, నిమ్మల శ్రీనివాసు, బొత్స మధు, ఎమ్.డి.ప్రసాద్, మేకా సాయి, వంశీ, అరవింద్, మల్లపురెడ్డి సోంబాబు, నాని, వీరమహిళలు కుర్మా సరళ, తుమ్మపాల ఉమా దుర్గ, ప్రమీల రాణి, గాయత్రి, దుర్గా బి బి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దబొండపల్లి గ్రామంలో జనసముద్రం మధ్య విజయచంద్ర పర్యటన అదుర్స్

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మండలం, పెద్దబొండపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే పార్వతీపురం నియోజకవర్గం జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన బోనెల విజయ చంద్ర రాకతో సందడి వాతావరణం నెలకొంది. జనసేన, టిడిపి, బిజెపి, జెండాలతో కళకళలాడిన పెద్దబొండపల్లి భారీగా చేరుకున్న జనసేన-టిడిపి- బిజెపి కార్యకర్తలు నాయకులు, ఇంటింటికీ వస్తున్న విజయ్ చంద్ర గారికి నినాదాలతో డప్పులు ,వాయిద్యాలతో మహిళలు ప్రజానీకం పూల మాలలు వేసి విజయ తిలకం దిద్ది మంగళ హారతులు పడుతున్న పెద్దబొండపల్లి గ్రామం ప్రజానీకం, చంద్రబాబు సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో అంశాలను ప్రజానీకానికి వివరిస్తూ ముందుకు నడిచిన విజయ చంద్ర ఈ కార్యక్రమంలో జనసేన, మండల అధ్యక్షురాలు ఆగూరు మని, పురుషోత్తం, చిన్నారావు, అన్న బత్తుల దుర్గాప్రసాద్, సంతు, గుంట్రెడ్డి గౌరీ శంకర్, చిట్లు గణేశ్వరరావు, విశ్వేశ్వరరావు, కనకరాజు, భాస్కర, జనసేన కార్యకర్తలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అనర్హులుగా ప్రకటించాలి- దేవర మనోహర




శతఘ్ని న్యూస్: చంద్రగిరి: అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోడ్ వర్తించదా అని జనసేన చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జి దేవర మనోహర్ ప్రశ్నించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రేణిగుంట మండల పరిధిలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాములలో దాదాపు 45 కోట్ల విలువైన ఓటరు ప్రభావిత బహుమతులు మరియు ప్రచార సామాగ్రిని ఎన్నికల అధికారులు సీజ్ చేయడం జరిగిందన్నారు. వీటిని గుర్తించి ఎన్నికల అధికారులకు సమాచారం ఇచ్చిన ప్రతిపక్ష పార్టీలపై కేసులు బనాయించడానికి విఫల ప్రయత్నాలు చేశారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 45 కోట్లతో ప్రజా ప్రయోజనమైన అభివృద్ధి పనులు చేసి ఉండొచ్చు కదా అని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హితవు పలికారు. వెంటనే ఎన్నికల సంఘం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అనర్హులుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. టిడిపి నేత దొడ్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం డబ్బులు వెచ్చించడం కన్నా ప్రచారాలకు చెవిరెడ్డి పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తానన్నారు. తుడా నిధులను మండలాలకు మార్పిడి చేసి అధికారులను ఉచ్చులో ఇరికించారని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో మండల నాయకులు మురళి, కిషోర్, హరీష్, సాయి పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 31 మార్చి 2024




## వైయస్సార్ కాంగ్రెస్ నుంచి జనసేనలోకి కొనసాగుతున్న వలసలు



శతఘ్ని న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ యువజన విభాగం నగర అధ్యక్షులు బండ్ల లక్ష్మీపతి రాయల్ జనసేనలో చేరారు. జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూర్ జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు, జనసేన, తెలుగుదేశం, బీజీపీ ఉమ్మడి తిరుపతి అభ్యర్థి మాట్లాడుతూ యువత పార్టీలోకి రావడం శుభపరిణామం. పవన్ కళ్యాణ్ తిరుపతిలో ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డి లు అభివృద్ధి పేరిట అరాచకం సృష్టించారు. తిరుపతి ప్రజలు కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డి లని ఓడించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఆధ్యాత్మిక నగరంలో ప్రజలు ప్రశాంతంగా ఉండేలా చూస్తా. భూమన కుటుంభం చేతిలో తిరుపతి జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి కి నోచుకోలేదు. మోది అండతో, చంద్రబాబు అనుభవం కు తోడు పవర్ స్టార్ పవన్ తో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. కూటమి ప్రభుత్వం రాగానే యువతకు ఉద్యోగాలు సృష్టి, పరిశ్రమల ఏర్పాటు చేస్తాం. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయినా నన్ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నా అన్నారు. జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కామెంట్స్ హరిప్రసాద్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో యువత చేరడం సంతోషం. వైసీపీకి అభినయ రెడ్డికి లక్ష్మీపతి రాయల్ షాప్ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇకపై షాక్ లు మాత్రమే మిగులుతాయి.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. జనసేన అభ్యర్థి ఆరని శ్రీనివాసులను ప్రజలు గెలిపించేందుకు ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారు. ప్రజల ఆకాంక్షలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది. జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ.. అబినయ్ రెడ్డిని ప్రజలు ఓడించడం ఖాయం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత జనసేనలోనికి రావడం సంతోషం. అందరం ఐక్యంగా ప్రచారం చేసి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గెలిపించుకుంటాం. ఆకేపాటి సుభాషిణి, జనసేన పిఏసీ కార్యదర్శి బలిజ సామాజికవర్గానికి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి చేసింది ఏమి లేదు. కరుణాకర్ రెడ్డిని కాపు కాసెందుకు బలిజలు సిద్ధంగా లేరు. లక్ష్మీపతి రాయల్, జనసేన లో చేరిన నాయకుడు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు, సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువతకి చేసింది ఏమి లేదు. నాతో మొదలైన రాజీనామాలు వైసిపి తిరుపతిలో ఖాళీ అవుతుంది. జనసేన.. టిడిపి.. బీజీపీ ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు ఖాయమైంది. ఆరణి శ్రీనివాసులు మెజార్టీ పెంపుకి మేమంతా కలిసికట్టుగా కృషి చేస్తాం అని పేర్కొన్నారు.